క్లుప్తంగా

14న మృత్యుంజయ హోమం

ప్రొద్దుటూరు కల్చరల్‌: అగస్త్యేశ్వరాలయంలో 14న ఆదివారం ఉదయం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా లోకకల్యాణార్థం మృత్యుంజయ హోమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్‌ కొత్తమిద్దె రఘురామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వేకువజామున అగస్త్యేశ్వరస్వామికి రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారికి విశేష పూజాకార్యక్రమాలు నిర్వహిస్తామని భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

అన్నదానం



భోజనం వడ్డిస్తున్న లక్ష్మీదేవి

ప్రొద్దుటూరు: స్థానిక జమ్మలమడుగు బైపాస్‌ రోడ్డులోని శ్రీవీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో గురువారం బి.నాగేష్‌ యాదవ్‌, సుధ కుమారుడు అఖిరనందన్‌ 8వ పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్‌ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి, కార్యదర్శి శివప్రసాద్‌ పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటేయండి



కవాతు నిర్వహిస్తున్న సాయుధ బలగాలు

బద్వేలు అర్బన్‌: ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని రూరల్‌ సీఐ విక్రమసింహ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్‌కౌశల్‌ ఆదేశాల మేరకు కేంద్ర సాయుధ బలగాలతో రూరల్‌ సీఐ విక్రమసింహ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. సమస్యాత్మక గ్రామాలైన తిరువెంగళాపురం, ఉప్పత్తివారిపల్లె, పుట్టాయపల్లె, గొడుగునూరు, అబ్బుసాహెబ్‌పేట, రాజుపాలెం, బయనపల్లెలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్‌ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలను నిర్వహించడమే లక్ష్యంగా ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో రూరల్‌ ఎస్‌ఐ రవికుమార్‌, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నాయి.

నిత్యపూజకోనకు బస్సు సౌకర్యం కల్పించాలి

కడప కల్చరల్‌ : జిల్లా కేంద్రమైన కడప ఆర్టీసీ బస్టాండు నుంచి ప్రతి సోమవారం నిత్యపూజకోనకు బస్సు సౌకర్యం కల్పించాలని తాళ్లపత్ర గ్రంథ పరిశోధకులు నాగదాసరి మునికుమార్‌ ఆర్టీసీ అధికారులకు విన్నవించారు. పుష్పగిరి క్షేత్ర రక్షణ కమిటీ ప్రతినిధి ఎస్‌.భారవితో కలిసి ఆర్టీసీ ట్రాఫిక్‌ ఇన్‌స్పెక్టర్‌ మంజుల కిరణ్‌కు ఆమె కార్యాలయంలో గురువారం వినతి పత్రం అందజేశారు. సోమవారం ఉదయం 6.30 గంటలకు కడప ఆర్టీసీ బస్టాండులో బయలుదేరి 8 గంటలకు చేరుకునే విధంగా, తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు నిత్యపూజకోనలో బయలుదేరి సాయంత్రం 4.30 గంటలకు కడపకు చేరేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఆర్టీసీ బస్టాండు, పాతబస్టాండు, మాచుపల్లి బస్టాండు, టక్కోలి, మాచుపల్లి, మూలపల్లి, సిద్ధవటం, వంతాటిపల్లి మీదుగా బస్సును ఏర్పాటు చేయాలని కోరారు.

నేడు ఎన్నికల ప్రచారం

వల్లూరు : మండలంలోని దిగువపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని దిగువపల్లె, డీ కొత్తపల్లె, మైసూరారెడ్డి కాలనీ, పైడికాలువ పంచాయతీ పరిధిలోని గోసులవారిపల్లె గ్రామాల్లో శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించే ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్‌ ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్‌ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డిలు పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌ అబ్బిరెడ్డి వీరారెడ్డి తెలిపారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాల ని ఆయన కోరారు.

శాంతి, సమైక్యతకు ప్రతీక రంజాన్‌

- ఘనంగా రంజాన్‌
- ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు



మైదుకూరు: ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



మైదుకూరు: ప్రవక్త సందేశాన్ని వినిపిస్తున్న ఇమామ్‌ ఖలీలుర్‌ రెహమాన్‌



బద్వేలు: శుభాకాంక్షలు తెలుపుకుంటున్న చిన్నారులు



ప్రొద్దుటూరు: ప్రార్థనల్లో పాల్గొన్న సినీనటుడు దావూద్‌



ప్రొద్దుటూరు కల్చరల్‌: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ప్రొద్దుటూరు కల్చరల్‌ : ముస్లింల పవిత్ర పండుగ రంజాన్‌ను గురువారం ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. పండుగ సందర్భంగా అల్లాహ్‌ను స్తుతిస్తూ ఒకరికొకరు రంజాన్‌ ముబారక్‌ తెలుపుకొన్నారు. స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఈద్గా మైదానానికి చేరుకుని ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనలు చేసేందుకు వచ్చిన ముస్లింలతో ఈద్గా మైదానం కిటకిటలాడింది. మైదానంతోపాటు ఆర్‌అండ్‌బీ బంగ్లా, పాలిటెక్నిక్‌ కళాశాల మైదానంలో ప్రార్థనలు చేశారు.

ఈ సందర్భంగా దర్గా మసీదు ఇమాం మౌలానా మేరాజ్‌రజా ఖాద్రి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ అల్లా చూపిన శాంతి, దయ, సేవా మార్గంలో నడవాలని సూచించారు. రంజాన్‌ పండుగ విశిష్టతను, అల్లా గొప్పతనాన్ని, ఖురాన్‌ పవిత్రతను అందరికి వివరించారు. మనం చేసే ప్రతి పని అల్లాహ్‌ చూస్తుంటాడని చెడుచేస్తే తగిన ఫలితం అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. తాము సంపాదించిన దానిలో శక్తి కొద్ది కొంత పేదలకు ఫిత్రా (దానం) చేశారు. అంజుమన్‌ అహలే ఇస్లాం కమిటీ అధ్యక్షుడు బొల్లవరం బాషా, సెక్రటరీ ఇలియాస్‌ ఖురేషి, ట్రెజరర్‌ ఖాదర్‌వలి, జామియా మసీదు మాజీ అధ్యక్షుడు ఎస్‌.అహ్మద్‌హుసేన్‌, ముస్లిం, పట్టణంతో పాటు పరిసర గ్రామాల ముస్లింలు పాల్గొన్నారు. రంజాన్‌ సందర్భంగా సినీ నటుడు దావూద్‌ ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మైదుకూరులో..

మైదుకూరు: శాంతి, సమైక్యతకు రంజాన్‌ పండుగ ప్రతీక అని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మైదుకూరులో గురువారం జరిగిన రంజాన్‌ వేడుకల్లో నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్థానిక నంద్యాల రోడ్డులోని ఈద్గా వద్ద జరిగిన రంజాన్‌ వేడుకల్లో ఇమామ్‌ ముఫ్తి ఖలీలుర్‌ రెహమాన్‌ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, మహమ్మద్‌ ప్రవక్త సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం పట్టణంలోని మసీదుల్లో ఇమాములుగా ఉన్న వారిని శాలువాలతో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మైదుకూరు పట్టణంలోని ముస్లిలందరికీ రంజాన్‌ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్‌ వేడుకల్లో వక్ఫ్‌ బోర్డు జిల్లా చైర్మన్‌ మదీనా దస్తగిరి, మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ మహబూబ్‌ షరీఫ్‌, నాయబ్‌ రసూల్‌, షౌకత్‌ ఆలీ, అక్బర్‌ ఆలీ, ఖాదర్‌, ఖలీల్‌, మున్సిపల్‌ కోఆప్షన్‌ సభ్యుడు ట్రాక్టర్‌ గౌస్‌, గౌస్‌ పీర్‌, పహిల్వాన్‌ మహమ్మద్‌, గౌస్‌, గోబిబాషా పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో రంజాన్‌

చాపాడు : మండల వ్యాప్తంగా గురువారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో రంజాన్‌ ప్రార్థనలు జరుపుకున్నారు. మండలంలోని చాపాడు, ఖాదర్‌పల్లె, వెదురూరు, రాజుపాళెం, తిమ్మాయపల్లె, అల్లాడుపల్లె, కేతవరం, పెద్దగురువళూరు, ఓబుళరెడ్డిపేట, మడూరు, అన్నవరం, గుంతచీపాడు గ్రామాలలోని ఈద్గాల వద్ద రంజాన్‌ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత గురువులు రంజాన్‌ పండుగ విశిష్టను వివరించారు.

ఘనంగా ఈద్‌–ఉల్‌–ఫితర్‌

బద్వేలు అర్బన్‌ : రంజాన్‌ పండుగను ముస్లింలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని వేలాదిమంది ముస్లింలు స్థానిక సిద్దవటం రోడ్డులోని ఈద్గా వద్దకు వెళ్లి సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మతగురువు ముఫ్తిఅబ్దుల్‌హాదిమౌలానా మాట్లాడుతూ ప్రవక్త బోధించిన శాంతి సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఖురాన్‌లోని సూక్తులను ప్రబోధించారు. ప్రార్థనల అనంతరం ముస్లింలు తారతమ్య బేధాలు లేకుండా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాస్క్‌ కమిటీ అధ్యక్షులు అల్లాబకాష్‌ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రంజాన్‌

కాశినాయన : ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో రంజాన్‌ను జరుపుకున్నారు. ఉదయాన్నే కొత్తబట్టలు ధరించి పరిమళద్రవ్యాలతో గ్రామాల్లోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్గా వద్ద మతగురువులు ఈదుల్‌ఫితర్‌ నమాజ్‌ను చదివారు.

గోపవరం మండలంలో..

గోపవరం : మండల పరిధిలోని రాచాయపేట, కాలువపల్లె గ్రామాల్లో రంజాన్‌ పండుగను పురస్కరించుకుని ముస్లింలు గురువారం గ్రామాల్లోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. 30 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు బుధవారం నెలవంక కనిపించడంతో గురువారం పండుగను నిర్వహించుకున్నారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా ఈద్గాకు వెళ్లి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



బద్వేలు: బద్వేలులోని ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



గోపవరం: ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



చాపాడు: ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం



కాశినాయన: నరసాపురంలో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

అందుబాటులో ఉంటా.. ఆదరించండి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు: ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని, వచ్చే ఎన్నికల్లో ఆదరించి గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కోరారు. స్థానిక వైఎంఆర్‌ కాలనీలోని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి కార్యాలయంలో గురువారం సాయంత్రం పద్మశాలీ కులస్తులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్మశాలీయుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కార్పొరేషన్‌ చైర్‌పర్సన్‌గా ప్రొద్దుటూరుకు చెందిన జింకా విజయలక్ష్మిని, మున్సిపల్‌ చైర్‌పర్సన్‌గా భీమునిపల్లి లక్ష్మీదేవిని నియమించినట్లు తెలిపారు.

19న పద్మశాలీ ఆత్మీయ సమావేశం

ఈ నెల 19న సాయంత్రం కొర్రపాడు రోడ్డులో పద్మశాలీ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు పద్మశాలీ కార్పొరేషన్‌ చైర్‌పర్సన్‌ జింకా విజయలక్ష్మి తెలిపారు. ఎన్నికల్లో పద్మశాలీయులంతా వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఆమె కోరారు. పద్మశాలీ ఆత్మీయ సమావేశానికి తప్పకుండా హాజరవుతానని, ఎన్నికల్లో అందరూ తమకు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో పద్మశాలీయ సేవా సంఘం పట్టణాధ్యక్షుడు అగ్గారపు శ్రీనివాసులు, భీమునిపల్లి నాగరాజు, తాండవ కృష్ణ, జింకా జయప్రకాష్‌, మేరువ పెంచలయ్య, నందం కుమార్‌, మంచాల మదన్‌ కుమార్‌, ఆయా వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు కానపల్లెలో ఎమ్మెల్యే ప్రచారం

మండలంలోని కొత్తపల్లె పంచాయతీ కానపల్లె గ్రామంలో శుక్రవారం ఉదయం 7 గంటలకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల మార్తల ఓబుళరెడ్డి తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జగనన్నకే ఓటేద్దాం

పెండ్లిమర్రి : రాష్ట్రంలో ప్రతి ఇంటికి మేలు చేసిన వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికే ఓట్లు వేసి గెలిపిద్దామని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్‌ రమ్యతారెడ్డి కోరారు. గురువారం సాయంత్రం పాత సంగటిపల్లె గ్రామ పంచాయతీలోని చెన్నంరాజుపల్లె, చెన్నంరాజుపల్లె దళితవాడ, కోనాయపల్లె, పాతసంగటిపల్లె, పాతసంగటిపల్లె దళితవాడ గ్రామాల్లో ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్‌ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఏ ప్రభుత్వంలో అయితే మీకు మేలు జరిగిందో వారికే ఓటు వేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్‌ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్‌ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌ చైర్మన్‌ బాలయ్య, మండల కన్వీనర్‌ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, ఎంపీటీసీ నాగమల్లారెడ్డి, జేసీఎస్‌ కన్వీనర్‌ అమర్‌నాథ్‌రెడ్డి, సింగల్‌ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, పాలతల చైర్మన్‌ నాగమల్లారెడ్డి, ఆగ్రో కార్పొరేషన్‌ డైరెక్టర్‌ చావలి శివ, సర్పంచ్‌ సుజాత, వైఎస్సార్‌ సీపీ నాయకులు మాజీ జెడ్పీటీసీ బాస్కర్‌, మనోహర్‌రెడ్డి, రామమోహన్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, చెన్నారెడ్డి, ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

బద్వేలు అర్బన్‌: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావుపూలే చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని విశ్రాంత జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్‌ మార్కారెడ్డి, వైవీయూ పాలక మండలి సభ్యులు కొండపల్లి సుబ్బారావు కొనియాడారు. పూలే 197వ జయంతిని పురస్కరించుకుని పూలే ఉత్సవ కమిటీ చైర్మన్‌ వై.గోపాలస్వామి, పూలే ఆశయసాధన సమితి చైర్మన్‌ బి.గురుమూర్తి ఆధ్వర్యంలో గురువారం స్థానిక సిద్దవటం రోడ్డులోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీల రిజర్వేషన్‌ కోసం పాటుపడిన దార్శనికుడు పూలే అని ప్రశంసించారు. స్త్రీల, రైతుల, కార్మికుల అభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేశారన్నారు. పూలే దేశంలో మొట్టమొదటగా మహాత్మ అనే బిరుదు పొందారని గుర్తుచేశారు. కుల, లింగ, వివక్షతకు తావు లేకుండా విద్య, సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే జ్యోతిరావుపూలే ఆలోచన విధానాన్ని ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. బీసీ సెల్‌ రాష్ట్ర నాయకులు బంగారు శీనయ్య, విశ్రాంత డీఎస్పీ కె.సి.వెంకటయ్య, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్‌, మాజీ మున్సిపల్‌ చైర్మన్‌ డాక్టర్‌ బి.మునెయ్య, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌రాజు, జగజ్జీవన్‌రామ్‌ ఆశయ సాధన కమిటీ కన్వీనర్‌ టి.రత్నం, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, పట్టణ అభివృద్ధి కమిటీ చైర్మన్‌ సతీష్‌రెడ్డి, మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్‌ రమేష్‌యాదవ్‌, సగర సంఘం నాయకులు సుబ్బరాయుడు, మత్స్య సంఘం నాయకులు రమణయ్య, ఆవాజ్‌ నాయకులు అన్వర్‌బాషా, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శులు రామసుబ్బయ్య, రెడ్డయ్య, జిల్లా అధ్యక్షులు బుర్రిరాజాయాదవ్‌, ప్రజా సంఘాల నాయకులు పిచ్చయ్య, చంద్రశేఖర్‌యాదవ్‌, సుభాన్‌బీ పాల్గొన్నారు.

టీడీపీ నేతలవి ఊసరవెల్లి రాజకీయాలు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బి.కోడూరు: వలంటీర్లపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఆ పార్టీ మండల స్థాయి నాయకులు ఎనలేని ప్రేమను చూపడం హాస్యాస్పదంగా ఉందని మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి విమర్శించారు. గురువారం మండలంలోని మేకవారిపల్లెలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ నిన్నటి వరకు వలంటీర్ల గురించి అసభ్య పదజాలంతో ఇష్టానుసారం మాట్లాడి రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్‌ నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌ ద్వారా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించారని ఆరోపించారు. టీడీపీ నాయకులు ఊసరవెల్లిలా వలంటీర్లపై కపట ప్రేమ చూపుతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు తానా అంటే మండల టీడీపీ తందానా అంటున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ, వలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్యాన్ని తెచ్చారని కొనియాడారు. సమావేశంలో వైఎస్సార్‌ సీపీ నాయకులు లక్ష్మీనరసారెడ్డి, ప్రహల్లాదరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, ఉప సర్పంచ్‌ శివారెడ్డి, మేకవారిపల్లె వాటర్‌షెడ్‌ చైర్మన్‌ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి ప్రజలే స్టార్‌ క్యాంపెయినర్లు

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి



ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్‌ సుధ

కలసపాడు: వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీకి ప్రజలే స్టార్‌ క్యాంపెయినర్లు అని, ప్రతిఒక్కరిని ఫ్యాన్‌ గుర్తుకు ఓటు వేసేలా చూడాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పిడుగుపల్లె దళితవాడ, పిడుగుపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేశామని, అర్హత ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలందించామని తెలిపారు. మహిళల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ వైఎస్సార్‌ ఆసరా, వైఎస్సార్‌ చేయూత ద్వారా అక్కాచెల్లెమ్మలకు వారి ఖాతాల్లో నగదు జమ చేశామన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వైఎస్‌ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్‌ సుధను గెలిపించాలని అభ్యర్థించారు. నియోజకవర్గ బూత్‌ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అంకన గురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, సుదర్శన్‌, పురుషోత్తంరెడ్డి, నారాయణయాదవ్‌, చిత్తారాజశేఖర్‌రెడ్డి, దేవసాని శ్రీనివాసులరెడ్డి, పులివీరారెడ్డి, ఎ.వి.భాస్కర్‌రెడ్డి, సింగరయ్య, థామస్‌ పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని మరోసారి ఆశీర్వదించండి

బద్వేలు అర్బన్‌: అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన సంక్షేమ సారథి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్‌ సుధ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులోని కోటిరెడ్డినగర్‌, తెలుగుగంగకాలనీ రోడ్డులో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పథకాలు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకే అందజేసేవారని, నేడు జగనన్న ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. అవినీతి రహిత సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. మున్సిపల్‌ చైర్మన్‌ రాజగోపాల్‌రెడ్డి, కుడా చైర్మన్‌ గురుమోహన్‌, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, కేశవరెడ్డి, బాలమునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ పుత్తా శ్రీరాములు, మున్సిపల్‌ వైస్‌చైర్మన్‌ గోపాలస్వామి, వైవీయూ పాలక మండలి సభ్యులు కె.సి.సుబ్బారావు, కౌన్సిలర్లు నారాయణరెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, బిజ్జంరమణ, నాగేశ్వర్‌రావు, సాంబశివారెడ్డి, చెంచయ్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్‌.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నడివీధి గంగమ్మ సన్నిధిలో హోమం



కళశాలతో మహిళా భక్తుల ఊరేగింపు



పూజా కార్యక్రమంలో భక్తులు

కడప కల్చరల్‌ : కడప నగరం హనుమప్పవీధిలోని నడివీధి గంగమ్మ క్షేత్రంలో జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం 108 మంది భక్తులు పాండురంగస్వామి ఆలయం నుంచి పవిత్రజలాల కళశాలతో మంగళ వాయిద్యాల మధ్య ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి చేరుకున్నారు. పవిత్రజలంతో అమ్మవారి మూలమూర్తిని అభిషేకించారు. అనంతరం క్షీరం, ఇతర ద్రవ్యాలతో పంచామృతాభిషేకం చేశారు. ఆవరణలో చండీ హోమం నిర్వహించి. పూర్ణాహుతి జరిపారు. అమ్మవారిని భక్తులందరూ దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



నృత్యాలు చేస్తున్న చిన్నారులు

పులివెందుల టౌన్‌ : రంజాన్‌ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం సాయంత్రం శిల్పారామంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. శిల్పారామం ఏఓ సుధాకర్‌ పర్యవేక్షణలో శ్రీరాజా కళానిలయం శిష్యబృందంచే నిర్వహించిన జానపద, శాస్త్రీయ నృత్యాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. రంజాన్‌ పండుగ సందర్భంగా ముస్లింలతో పాటు పట్టణంలోని పలువురు పెద్ద సంఖ్యలో శిల్పారామాన్ని సందర్శించారు. ఊయలలు, జారుడు బల్లలు, బోటింగ్‌ షికార్లు చేస్తూ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు. సందర్శకుల తాకిడితో శిల్పారామం సందండిగా మారింది.

వైఎస్సార్‌ లేక్‌ ఫ్రంట్‌లో..

రంజాన్‌ పండుగ సందర్భంగా డాక్టర్‌ వైఎస్సార్‌ లేక్‌ ఫ్రంట్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను అలరించాయి. ముస్లిం సోదరులు లేక్‌ సందర్శనలో ఒకరికొకరు ఈద్‌ముబారక్‌ తెలుపుకున్నారు.పులివెందుల మహేష్‌ ఎస్‌కే ఫిల్మ్‌, స్టూడియో దీక్షు ఈవెంట్స్‌ ఆర్కెస్ట్రా సంయుక్తంగా జానపద, స్కిట్స్‌, సినీ నృత్యాలు ఆకట్టుకున్నాయి. హీరో పులివెందుల మహేష్‌, ఏపీ04 రా మాపురం హీరో రామ్‌జాక్కల, యాంకర్స్‌ సాయి ఈశ్వరి, సాత్విక, హసీలచే కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో డ్యాన్స్‌ మాస్టర్‌లు రాజా, శర్వ పాల్గొన్నారు.